★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 4-122, SUNDAR NAGAR,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 3 | సంచిక : 2 | ఎడిటర్ : **వై. కనకరాజు** | 2008 సెప్టెంబర్ 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

**★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.**

**★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.**




*(గతసంచిక తరువాయి....)*

**ప్ర**తిక్షణం ప్రతిదినం మనల్ని మనం పరీక్షించుకొంటూ సాగితే దేవుడే తన లేఖనాల ద్వారా సరిచేస్తూ లోకంలో మనల్ని అద్భుతంగా మలచగలరు. అనేకులకు మనమే ఓ మాదిరిగా ఉండేట్లు మన బ్రతుకులను తన లేఖనాలతో మార్చగలరు.

మనమలా అవ్వాలంటే దైవ లేఖనాలు మనకు తెలిసుండాలి. అంటే ప్రతిదినం లేఖనాలు చదివి, గ్రహించుకొని మన హృదయాల్లో భద్రపరచుకోవాలి. అట్టివారిని దేవుడే తన కృపతో నడిపించి మహిమ పరచును. ఆలాగున మహిమ పరచబడిన వారిని గూర్చి బైబిల్లో మనమనేకచోట్ల చూడగలం. వారిలో ప్రథములుగా మన పభువైన యేసుక్రీస్తు కన్పడతారు. ఆయనే దైవకుమారులుగా మనకు మాదిరి. యేసును మాదిరిగా తీసుకొన్న ఆనాటి ఆయన శిష్యులు ఎట్టి మహిమను పొందారో నేడు మనకు విధితమే. ఆయన శిష్యుల పేర్లు పలుకకుండా బైబిలును బోధించుట అసాధ్యంగా కన్పిస్తుంది. మనము కూడా వారిని మాదిరిగా తీసుకుంటే మనకు అట్టి మహిమను ఇచ్చుట దేవునికిష్టమే! యేసు చూపిన మార్గమే మనకు శిరోధార్యం. ఆయన జీవన విధానమే మనకు అనుసరణీయం. దేవుని ప్రేమ ఎట్టిదని ప్రశ్నించువారికి యేసు జీవితమే సాక్షి. మనమాయనకు సాక్షులం. అందుకు నిదర్శనమే ఈ వాక్యం......

**★ దేవుని ఆజ్ఞయేదనగా-ఆయన కుమారుడైన "యేసుక్రీస్తు నామమును" నమ్ముకొని, ఆయన మనకు ఆజ్ఞనిచ్చిన ప్రకారముగా ఒకనినొకడు ప్రేమింప వలెననునదియే. ఆయన "ఆజ్ఞలను" గైకొనువాడు ఆయనయందు నిలిచి యుండును, ఆయన వారియందు నిలిచియుండును.**

పై వాక్యం మనం ఆయన ఆజ్ఞలను గైకొనాలని తేటతెల్లం చేస్తుంది. అందువల్ల ఆయన ఆజ్ఞ ప్రకారం ఒకరినొకరు ప్రేమించాల్సిందే. ఆలాగున లోకంలో అందరూ ఒకరినొకరు ప్రేమించుకుంటుంటే శాంతి సమాధానాలకై మానవ జాతి వెంపర్లాడాల్సిన అవసరమే లేదు. ఇది అక్షర సత్యం. ఇది ప్రభువైన యేసుక్రీస్తు తన జీవితంలో చూపారు. మనల్ని అనుసరించమన్నారు. ఇంతకుమించిన భాగ్యం మనకేం కావాలి. తోటి మానవుని ప్రేమించుట అలవాటైతే ప్రతి వ్యక్తి జీవన విధానమే మారిపోతుందనుట తథ్యం. నోటి మాటల్లో ప్రేమ కాక చేతల్లో ప్రేమచూపించిన యేసు మనకు ఆదర్శప్రాయులు.

**★ ఈ లోకపు జీవనోపాధి గలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు అతని యెడల ఎంతమాత్రమును కనికరము చూపని వానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును?**

అనేకుల బ్రతుకులకు పై వాక్యం కనువిప్పు కావాలి. చదివిన తర్వాత గ్రహింపక మాకు కాదులేయని కళ్ళు మూసుకొంటే అది వారిష్టం.

*(వచ్చే సంచికలో......)*

**తండ్రియైన దేవునికి, ప్రభువైన యేసుక్రీస్తుకే మహిమ కలుగును గాక**




ప్రభువునందు ప్రియులకు!

**క్రైస్తవ కుటుంబాల నుండి ఇంతకు ముందెన్నడూ రానటువంటి వినూత్న పోకడలతో తెలుగు వారందరి ముందుకు త్వరలో రాబోతుంది "ఆశీర్వాదం" మాస పత్రిక. చదివిన వారందరు ఇంకొ కరికి తెలిపే విధంగా "ఆశీర్వాదం" ఉండాలనే మా ఆశ. మీరంతా సహకరిస్తే అదేమంత పెద్ద విషయం కాదు. అందుకు మీ ప్రార్ధనా సహకారాలు ఎంతైనా అవసరం. అమూల్యమైన ఓ గొప్ప మాస పత్రిక "ఆశీర్వాదం" అని మీరు చదివిన తర్వాత చెప్పక మానరు. ఇది నిజం. మా కొరకును ప్రార్థించుడి. మీ ప్రేమను బట్టి....**

**దేవునికి స్తోత్రము**

ప్రజాభిప్రాయంలో....

# ఆశ్చర్యకరమైన పథకం ఆరోగ్య శ్రీ

## శ్రీకాకుళం జిల్లాలో అనేక ప్రాంతాల్లో అవకతవకల నడుమ నలుగుతున్న ఇందిరమ్మ గృహాలు?!

ప్రభుత్వం ఎంత వేగంగా స్పందిస్తే అంత మంచిదని కాంగ్రెస్ కార్యకర్తలెందరో భావిస్తున్నారు.

**పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యతన్న వాక్యాన్ని నెరవేరుస్తూ ప్రేమతో చందాలు పంపి క్రైస్తవనాడును బలపరుస్తున్న మీకు మా వందనములు**

## పార్టీ ప్రకటనలో ఎవరినీ విమర్శించని కొత్త ఒరవడి

- రాజకీయాల్లో ఇదో క్రొత్తపంథా
- రాబోయే రోజుల్లో కాబోయే నాయకులకు ఇది ఎంతైనా అనుసరణీయం
- ఓ మంచి సంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు మెగాస్టార్ అంటున్న విశ్లేషకులు
- అనూహ్యంగా వలసలు.
- చిరు రావ్వ రాజకీయాలను శాసించనున్నారా?
- ఇకపై ప్రజల్లో వాడి వేడి చర్చలు? అభిమానుల్లో ఇప్పటికే బోల్డంత సందడి
- ముందంతా రాజకీయ సందడే. ఎలక్షను వరకు అన్నిసంచలన ప్రకటనలే
- ఎవరు ఎటు? ఎప్పుడెటు? అంతా అయోమయం అంటోన్న సామాన్యజనం!



## క్రైస్తవనాడు ఆహ్వానం

పాఠకులకు మరియు కాపర్లకు ఓ విన్నపం!
మీరు విశాఖ వారైనా, దూరప్రాంతాలవారైనా
మీకిదే మా ఆహ్వానం!!
మీ రాక, మీ ప్రార్థనలు మాకు ఆశీర్వాదం

ప్రతి నెల 20 తేదీన సా॥ కార్యాలయం వద్ద ప్రార్థన జరుగుతుంది. అవకాశం ఉన్నవారు పాల్గొనాలని తెలియజేస్తున్నాం

H.O. : D.No. 4 -122, SUNDAR NAGAR,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040
Cell : 9490266640, 9346960601, 9292006116,

**★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 3 సంచిక : 2 1-15 సెప్టెంబర్, 2008

## నేర్పేది, నేర్చుకొనేది ఏమైఉండాలి?

**తో**టివారిని వారి బ్రతుకుల్ని ఛిద్రం చేస్తున్న వారెవరైనా నేర్చుకోవాల్సింది "ప్రేమే". టెరర్రిజం పేరున దారుణమారణ కాండలు జరిపే వారందరూ వారిని గూర్చి వారాలోచించు కొంటే వారి మార్పుకు అదే నాందవచ్చు! ఎదుటివారి బ్రతుకులు వీరికెంత తృణప్రాయంగా కన్పడుతున్నాయో ఆలోచించువారెవ్వరి హృదయమైనా ఆక్రోశించకమానదు. బాంబు దాడుల్లో చనిపోతున్న వారు వీరిలాంటి వారు కారా?! బాంబులతో ఎందరో అమాయకుల జీవితాల్ని, మరెందరో బ్రతుకుల్ని ఛిద్రం చేస్తున్నప్పుడు వీరికి - వీరి తండ్రులు, తల్లులు, పిల్లలు గుర్తుకు రారా? ఇదేనా వీరు నేర్చుకొంటున్నది? ఇటువంటి రాక్షస ప్రవృత్తి ఎవరు నేర్పుతున్నారు? ఎలా వీళ్ళకబ్బుతోంది? అలా నేర్పినవాళ్ళెవరైనా వారింట్లో అలా బాంబులు పేల్చుకోగలరా? లేక కనీసం వారి గుమ్మాల్లోనైనా పేల్చుకోగలరా అలా చేయలేని వారికి అమాయకులైన ఇతరుల ప్రాణాల్ని తీసే హక్కు ఎవరిచ్చారు? ఎవరివ్వగలరు? ఇటువంటి హేయమైన రాక్షస పవృత్తిని నేర్పే ఏ సంస్కృతైనా, మతమైనా, ప్రభుత్వమైనా, మనిషైనా, తుదకు ఏ గ్రంథమైనా... ఆ గ్రంథంలో ఉన్న దేవుడైనా? నాకొద్దు అనగలిగిన స్థితికి మనిషి ఎదగాలి. సాధారణంగా ఏ గ్రంథంలోను అటువంటి బోధలుండవని పెద్దలు చెప్తారు. ఆ మాటలను పెడచెవిన పెట్టినవారే ఇటువంటి చేష్టలకు పాల్పడతారు. మారణకాండకు విరుద్ధంగా, లోకానికి ప్రేమను పంచే విధంగా, ఆ ప్రేమతో లోకాన్ని జయించే విధంగా, ఆ గెలుపుతో ప్రేమసామ్రాజ్యాన్ని స్థాపించి పరిపాలించే దేవుని బిడ్డలుగా మనం జీవించాలి. అట్టి ప్రేమాపూర్వక జీవిత పాఠాల్నే ఎవరైనా నేర్పాలి, నేర్చుకోవాలి. అప్పుడే మన జన్మ పరిపూర్ణమై సార్ధకమవుతుంది! ఏమంటారు? నేర్పేది నేర్చుకొనేదీ "ప్రేమైయుండాలి".

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

ఎడిటర్‌కు వ్రాయాలంటే :
Y.KANAKA RAJU
POST BOX - 1635,
AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

కార్యాలయానికి వ్రాయాలంటే:
CHRISTAVANAADU
POST BOX - 405,
WALTAIR R.S.
VISAKHAPATNAM - 530 004

**ప్రార్ధనలతో, చందాలతో క్రైస్తవనాడును బలపర్చండి**

**క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాను కట్టి సహకరించండి**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

## భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట...

బైబిల్ × సైన్స్ 33

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

సేకరణ, వివరణ : వై.ఎల్.రవిరాజు

### ★ నీవు భూమిని స్థాపించితివి అది స్థిరముగా నున్నది సమస్తము నీకు (దేవునికి) సేవచేయుచున్నవి.

*(గతసంచిక తరువాయి....)*

**★ యేసు దేవాలయములోనికి వెళ్లి బోధించుచుండెను. యూదులు అందుకు ఆశ్చర్యపడి చదువుకొనని ఇతనికి ఈ పాండిత్యమెట్లు వచ్చెనని చెప్పుకొనిరి**

దేవుని గూర్చి ఎన్నో ఆశ్చర్య సంగతులు యేసుక్రీస్తువారు చెప్పారు. అలాగే మానవుల కోసం వారి పాపాలకోసం చాలా హెచ్చరికాపూర్వకమైన మాటలు చెప్పారు. మానవులు చేసిన పాపాలవల్లే భూమి నాశనమైపోతుందని కూడా చెప్పారు. అదే విషయం ఆయన శిష్యులూ ప్రకటించారు. ఆయనను నమ్మిన క్రైస్తవుల్లో కొందరు ఆయన భోదను అనుసరిస్తుంటే మరికొందరు మాత్రం అందుకు బిన్నంగా వ్యవహరిస్తున్నారని ఇట్టే గమనించగలం. మానవులు వారి పాపాలు సంపూర్తి అగుటతోడనే దేవుని తీర్పు వలన వారు నశించబడతారని లేఖనాలు తెలియజేస్తున్నాయి.

**★ ఆకాశము వారి దోషమును బయలుపరచును.**

**భూమి వారి మీదికి లేచును. వారి యింటికివచ్చిన ఆర్జన కనబడకపోవును. దేవుని కోపదినమున వారి ఆస్తి నాశన మగును.ఇది దేవుని వలన దుష్టులైన నరులకు ప్రాప్తించు భాగము. దేవుని వలన వారికి నియమింపబడిన స్వాస్థ్యము ఇదే.**

ఎవరి పాపాలైనా సంపూర్తి అయినప్పుడు జరిగేదేంటో పై లేఖనాల్లో చూసారు.ఆకాశం వారి



దోషాలను బయలుపరుస్తుందట! ఎందుకంటే మనం ఏది చేసినా (పాపం చేసినా , పుణ్యం చేసినా) ఆకాశం క్రిందే చేస్తాం. ఇంటికి వచ్చిన ఆర్జనేదైనా కనబడదు అంటే ఉపయోగపడదని భావించాలి. మనిషికి ఎంత ఆస్తి ఉన్నా దేవుని ఉగ్రతను తప్పించజాలదు. దేవునికి స్వాస్థ్యంగా పుట్టిన మనం నరకానికి చేరరాదనే దేవుడు ఆశిస్తూ లేఖనాల ద్వారా అందుకు మార్గాన్ని వెల్లడిచేసారు. చెడు మన జీవితంలో జరుగకుండా ఉండాలంటే భూమి మీద బ్రతికినంత కాలం దేవుని ఉద్ధేశ్యములను లేఖనాలలో వెతుకుతూ బ్రతకాలి. మనకున్నదేదైనా ముందుగా ఆయన కోసం వెచ్చించి బ్రతకాలి. ఎవరి తరములో వారు దేవున్నెరుగని వారికి దేవుని కోసం తెలియజేస్తే అట్టివారికి ఆయన ఒక లోకం ఉంచారని బైబిలు వెల్లడిచేస్తుంది. **అదేపరలోకం.** మంచికార్యాలు చేస్తూ దేవుని యందు భయభక్తులతో జీవిస్తే చనిపోయిన తర్వాత ఆ లోకానికి మనం చేరుతాం. ఇది బైబిలు మనకిస్తున్న భరోసా.

**★ ఇదిగో ఆయన ఇచ్చు బహుమానము (పరలోకం) ఆయన యొద్దనే యున్నది.**

దేవుని కోసం బ్రతికి పరలోకాన్ని పొందుతారో లేదా ఆయనను మరిచి ఇహలోక ఆశలకొరకు వెంపర్లాడి తుదకు నరకానికి చేరుతారో ఆలోచించేది, ఆచరించేది **భూమిపైనే.** మన చేతుల్లోనే ఉంది. నిర్ణయించుకోవాల్సిన సమయం ఇదే.

క్రైస్తవనాడు యాజమాన్యం నుండి మరో అక్షర దైవోపదేశ, సమసమాజ వార్తా మణిహారం.
తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచే రూపకల్పనతో రాబోతున్న అమూల్య మాసపత్రిక




ప్రార్థించండి ! ప్రోత్సహించండి !! దైవ 'ఆశీర్వాదం' పొందండి !!!

# నాలుగు కాళ్ల కోడిపిల్ల!

బోగాపురం : నాలుగు కాళ్ల కోడిపిల్ల విజయనగరం జిల్లా భోగాపురం సమీపాన జన్మించి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. 22 రోజుల అనంతరం ఎనిమిది పిల్లల్ని పెట్టింది. వీటిలో నలుపు తెలుపు రంగులు గల కోడి పిల్లకు నాలుగు కాళ్లు ఉండటాన్ని యజమాని గుర్తించారు. పదివేల కోళ్లలో ఒక కోడికి ఇలాంటి అరుదైన జననం జరుగుతుందని పశువైద్య నిపుణులు చెప్తున్నారు. దానికి కారణం అండంలో రెండుపిల్లలు జననానికి అవకాశం ఉన్నా, పూర్తిస్థాయిలో జరగకపోవడం వల్ల కూడా అలా అవయవాలు అధికంగా ఏర్పడే అవకాశం ఉందని వైద్యులు చెప్తున్నారు.

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

(గత సంచిక తరువాయి....)

**3. ప్రార్థన : ఒక ఆత్మీయ పోరాటము : ప్రార్థనపై సాతానుడు దాడి చేసినప్పుడు విశ్వాసి యొక్క విజయము**

ఈ పోరాటం ఇద్దరు యజమానుల మధ్య జరిగేది. 1. నిత్యుడగు తండ్రి చిత్తము. 2. చీకటి రాజ్యాధినేత చిత్తము (సైతాను). దేవుడు తన సార్వభౌమత్వములో విశ్వాసులు దృఢమైన నిశ్చయతతో ప్రార్థించకపోతే ఆయన తన చిత్తం జరగకుండా ఆపుతాడు. తద్వారా తాత్కాలికంగా సాతానుడు విజయం పొందుతాడు. అనగా దేవుని పిల్లల ప్రార్థనపై సైతాను క్రియలు పెద్ద వ్యతిరేకతగా మారుతుంది. కాగా, 1. సైతాను, 2. శరీరం, 3. లోకాశ, అనే త్రిత్వము అయిన బలమైన శక్తిని ప్రార్థనపై సైతాను ప్రయోగిస్తాడు. ఇది సాతానుడు సాధిస్తే మనపై గెలిచినట్లే. అది కాకుండా సంఘం గెలిస్తే సాతాను కార్యం ఘోర పరాజయ మౌతుంది.

సైతాను ప్రార్థనను ఎలా అడ్డగిస్తాడో చూద్దాము. ఆ తరువాత విజయానికి మార్గం చూద్దాము. సంఘానికి విజయం తప్ప మార్గం లేదు. అంతిమ విజయం దేవునిదే.

**ప్రార్థనపై సాతాను పోరాటం అదుపు లేని నాశన కరుడు (సాతాను)**

ఒక్కప్పుడు నిత్యుడగు తండ్రి సాతానుని ఒక ప్రశ్న అడిగినాడు. -"యెహోవా-నీవు ఎక్కడ నుండి వచ్చితివని అడుగగా" - "అపవాది భూమిమీద ఇటుఅటు తిరుగులాడుచూ అందులో సంచరించుచు వచ్చితినని యెహోవాకు ప్రత్యుత్తరమిచ్చెను" (యోబు 1:7). సాతాను లోకాధికారి (ఈలోక దేవుడు) వాడు ఎప్పుడూ విశ్రమింపడు. విశ్వాసులెపుడైనా విశ్రాంతి తీసుటారేమోగాని సాతాను ఎప్పుడూ విశ్రాంతి తీసుకోడు. వాడు నిద్రపోడు అని మా సంఘస్తులతో చెబుతాను. సాతాను నిత్యం భూమిమీద అటుఇటు సంచరిస్తాడు. తిరుగులాడుతాడు. సాతాను ఎందుకు తిరుగుచున్నాడు. ఏమి చేయబోవుచున్నాడని మనం అనుకోవచ్చు. దీనికి అపొ... పేతురు మనకు సమాధానం ఇస్తున్నాడనగా - "నిబ్బరమైన బుద్ధిగలవారై మెళకువగా ఉండుడి. మీ విరోధియైన అపవాధి గర్జించు సింహం వలె ఎవరిని మ్రింగుదునాయని వెదకుచూ తిరుగు చున్నాడు." - (1 పేతురు 5:8). కాబట్టి సాతాను అటుఇటు తిరుగుచూ చిన్న సందు దొరికితే దాడిచేయడానికి పొంచియుంటాడు. అయితే వాడు ఎవరిపై దాడి చేస్తాడు? ముఖ్యంగా విశ్వాసులపై ప్రార్థనా విషయంలో దాడిచేయడానికి ఇష్టపడతాడు. అనగా ప్రార్థన చేయకుండా చేయటం, విజయవంతమైన ప్రార్థనను చెయ్యనివ్వకుండా ఉండటమే సాతానుడి ప్రధమ వ్యూహము.

దేవుని బిడ్డలారా! నాతోపాటు ఒక విషయమును గమనించవలెనని వినయముతో బ్రతిమాలు చున్నాను. అదేమనగా! ప్రార్థనకు వ్యతిరేకముగా సాతానుడు పోరాడి కొన్ని గొప్ప విజయములు సాధించినందున ఇప్పటికీ ప్రపంచమంతా సువార్తతో పట్టబడలేదు మరియు సంఘము మచ్చ మరియు కళంకము లేకుండా చేయబడలేదు. ప్రపంచ సౌవార్తీకరణ విషయములో విజయమునకు కేంద్రము బోధకులు మరియు సువార్తికులు కారనియు, వారు అవసరమే అయినా, అసలైనది ప్రార్థనయే అను సత్యమునకు దేవుడు మన నేత్రములను తెరచునుగాక! అంత్యదినములను గూర్చి ఊహాగానములు చేయువారి కోరికలను తృప్తిపరచుటకై కాక, తనను ప్రేమించి తన రాకడను త్వరపెట్టు

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

ఒక ప్రార్థనలో పరిపాలకులుగా ఉన్నవారి కోరికలను నెరవేర్చుటకై లేచునా? ప్రార్థనా రంగములైన విజ్ఞాపన, ప్రాధేయత, ఉపవాసము అనునవి శత్రువు దాడిని ఎదుర్కొనుచున్నవి. ఈ యదార్థస్థితిని చూచునట్లు దేవుడు మన నేత్రములను తెరచి వీటిని ఎట్లు ఎదిరించవలెనో మనకు ఉపదేశించును గాక! సాతాను, అవిశ్రాంతిగా పని చేయుచున్నాడు. మనము కూడా అట్లే ఉందుము గాక! వీడు మనలను నాశనము చేయగోరుచున్నాడు. మనమే ముందు వాడిని నాశనము చేయుదము గాక!

**జ్ఞానము లేక నశించుట**

తన ప్రజలు జ్ఞానం లేక నశించుచున్నారని ప్రభువైన యేసు చెప్పెను. సగటు విశ్వాసికి వాక్యంలోను, ప్రార్థనలోను, జయజీవితం గురించి, తదితరముల గురించి ఎంత అజ్ఞానిగా ఉన్నాడో గమనించినచో ఆశ్చర్యం వేస్తుంది. దీనికంతటికి మూలకారణం సాతానే. వాడు విశ్వాసులకు గ్రుడ్డితనం కలుగజేస్తున్నాడు. కుమారుని రక్తం ద్వారా తండ్రికి సమీపస్తులు అన్న సత్యాన్ని గూర్చి సాతాను విశ్వాసులకు అంధత్వం కలుగజేస్తాడు. విశ్వాసి పాపి అని వాని ప్రార్థన దేవుడాలకించడని బలంగా ప్రభోధిస్తాడు. ప్రార్థన చేసినా వినడని, పాపం ఒప్పుకొనబడి, క్షమింపబడినా అవి ఎంతమాత్రము



బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్

క్షమింపబడలేదని, హృదయమంతా పాప భారంతో నిండియుండేటట్లుగా, చేయని పాపాలు కూడా చేస్తామనే భావముతో వారిని పీడిస్తూ ఉంటాడు. ఎట్లాగూ భయంకర పాపం చేయబోతున్నావు కాబట్టి ప్రార్థన చేయటం అనవసరం కదా! అని భోదిస్తాడు. ప్రార్థన చేసే విశ్వాసులకు, దేవునికి నీ మీద చాలా కోపం ఉంది. నీవు ఎంత మొత్తుకున్నా లాభంలేదు అని చెప్తాడు. కొంతకాలం ఆగితే అదే తగ్గిపోతుంది. అప్పుడాయన చల్లబడతాడు, అప్పుడు నీ పాపం ఒప్పుకొందువుగాని అని నిన్ను భ్రమపెడతాడు. కొంతమందితోనేమో పాపాలు ఎందుకు ఒప్పుకోవటం, అన్ని గాయాలనూ కాలమే మాన్పుతుంది.

(ఇంకావుంది)

# కృప Grace

– శ్రీమతి పి. మేరి జైరాజ్

'కృప' అనే మాటకు అర్ధము " అయోగ్యుల యెడల దేవుని అనుగ్రహము' లేక "కటాక్షము". మనము దేనికి యోగ్యులముకామో దానికి యోగ్యులుగా చేయుటే 'కృప'. పాపులమైన మనము తీర్పుపొందవలసియుండగా దేవుడు ఆ తీర్పునుండి మనలను విడిపించుట లేక విమోచించుట కృప (ఎఫెసీ 2:4,5). "అయినను దేవుడు కరుణా సంపన్నుడైయుండి మనము మన అపరాధముల చేత చచ్చినవారమై యుండినప్పుడు సహితము మన యెడల చూపిన ప్రేమచేత మనలను క్రీస్తుతో కూడ బ్రతికించెను" "కృప చేత మీరు రక్షించబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే.

**1. మోషే జీవితములో దేవుని కృప:**

(నిర్గమ 3:11, 13; 4:1-3). దేవుడు మోషేకు అనుగ్రహించిన ఆజ్ఞ అల్పకార్యము కాదు. ఆ దినములలో ఉన్న సామ్రాజ్యాలలో "ఐగుప్తు" ప్రపంచ అధికృత గల సామ్రాజ్యము. ఒక దుష్టజాతి. పైశాచిక నాయకుడైన ఫరో దానికి అధిపతి. వారు చీకటిని ఆరాధించువారు. అతనికి ఆ అధికారము దైవ సంబంధంగా సంక్రమించినట్టు పరిగణించేవారు. అప్పటి ప్రపంచములో ప్రతి దేశము ఫరో యెడల భయము కనుపరిచేది. 30 లక్షల మంది ప్రజలను బానిసత్వం నుండి విడిపించుమని ఫరోతో చెప్పాలని మోషేకు దేవుడు ఆదేశించినపుడు తన అసమర్ధతను, బలహీనతను బట్టి మోషే అనుకూలంగా స్పందించడానికి బదులుగా, తక్షణం ప్రతికూలంగా స్పందించాడు. నిర్గమ 3:11 - నేను ఎంతటికాడను; ప్రభువా నీ పేరేమిటి? నేను మాట నేర్పరిని కాను; వారు నన్ను నమ్మరు; ఇంకెవరినైనా పంపు. అయితే దేవుని కృపద్వారా మోషే ఐగుప్తు వెళ్ళాడు. అద్భుతములతో మహాత్కార్యములతో ఇశ్రాయేలు జనాంగమునకు దేవుడు వారిని నడిపించమని ఆజ్ఞాపించి, పాలుతేనెలు ప్రవహించు కనాను అనగా వాగ్ధానదేశపు దిశగా నడిపించాడు

**2. గిద్యోను జీవితంలో దేవుని కృప:**

న్యాయాధిపతి 6: 1- 24. మిద్యానీయుల దండు నుండి తన ప్రజలను విడిపించుమని దేవుడు గిద్యోనుకు ఆదేశించాడు. అనేక సంవత్సరములు ఇశ్రాయేలీయులకు ఓటమే తెలుసు. యెహోవా అతనిని ప్రోత్సాహపరచి, అతనితో ఉంటానని ప్రమాణం చేసినా గిద్యోను దేవుని మాటకు ప్రతికూలంగా స్పందించాడు. నేను దేని సహాయముతో ఇశ్రాయేలీయులను రక్షింపగలను. నా కుటుంబము మనష్షే గోత్రములోఎన్నికలేనిదే? నా పితరుల కుటుంబములో నేరు కనిష్ఠుడనైయున్నాను. భయము, అసమర్ధత అతనిలో ఉన్నప్పటికీ దేవుని కృపతో గిద్యోను ఇశ్రాయేలీయులను రక్షించెను.

**3. పౌలు జీవితంలో దేవుని కృప:**

(అపో.కా. 15:40; 2 కొరింధి 11:22-29). పౌలు భక్తుడు వ్రాసిన అన్ని పుస్తకములలో (పత్రికలు) దేవుని కృప, దేవుని కృపా సమృద్ధి మీకు కలుగును గాక అని వ్రాస్తాడు. పౌలు భక్తుడు దేవుని కృపను అపరిమితముగా అనుభవించెను. 1 తిమోతి 1:12లో పూర్వము హానికరుడను, దూషకుడను, హింసకుడను అవిశ్వాసినైన నన్ను ఆయన కృపచేత రక్షించెను అని బైబిల్‌లో వ్రాయబడింది. తన వ్యక్తిగత జీవితంలో దేవుని కృపను గూర్చి వ్రాసెను (2 కొరింధి 11:22). పౌలు జీవితంలో ఒక ముల్లు సాతాను దూతగా ఉంచబడెను అని చెప్పుచున్నాడు. పౌలు దాని విషయమై వేడుకొనగా నా కృప నీకు చాలును అని దేవుడు జవాబు ఇచ్చెను (ఎఫెసీ 3:11). పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఆయన కృపను అనుగ్రహించెనని పౌలు సాక్ష్యమిచ్చుకున్నారు.

కనుక దేవుడు మనందరి జీవితంలో తన కృప వెల్లడి చేయాలని ఇష్టపడుతున్నాడు. (2 కొరింధి 9:8) మరియు అన్నిటియందు ఎల్లప్పుడు మీలో మీరు సర్వ సమృద్ధిగలవారై ఉత్తమమైన ప్రతికార్యము చేయుటకు దేవుడు మీ యెడల సమస్త విధములైన కృపను విస్తరింపజేయగలడు (హెబ్రీ 4:16). మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో ఆయన కృపాసనము నొద్దకు చేరుదము.

నీ జీవితపు ప్రతి రంగంలో ఎదురయ్యే ప్రతి సమస్యలోను సమర్ధతనిచ్చే దైవకృప పొందాలని నిర్ణయం తీసుకో. ఆ కృప కొరకు ఎదురుచూడు. ఆమేన్!!

క్షేమాభివృద్ధి సౌజన్యంతో....

# పాఠకుల ఆలోచనలలో.... క్రైస్తవనాడు

చదువుటకుగల కారణాలలో కొన్ని....

ప్రభువైన యేసుక్రీస్తును అత్యద్భుతంగా, ఆశ్చర్యకరరీతిలో అనేక నామాలతో వర్ణించుట. ముందుగా ఆయనకిచ్చి ప్రతిఫలం పొందగలవాడెవడని వ్రాయబడిన లేఖనాన్ని అలా వర్ణించుట నెరవేరుస్తుంది. ఆ లేఖనాన్ని ఇష్టంతో మొదటిపేజీలో యేసుక్రీస్తుని వర్ణించుట 'క్రైస్తవనాడు' ప్రత్యేకత.

సమకాలీన రాజకీయ వార్తలు, సమీక్షలు వీలును బట్టి ప్రస్తుత పరిస్థితిని తెలియజేస్తూ ఎన్నదగిన ఎడిటోరియల్

దేవుని జ్ఞానం అనంతమైనదని మానవవిజ్ఞానం అందులో కొంతమాత్రమే. శాస్త్రవేత్తల పరిశోధనలను బైబిలు లేఖనాలతో సమకాలీన పరిస్థితులతో సరిపోల్చుట. అద్భుతంగా అనిపించునట్లు సాగుతున్న వివరణలు.

సంచలనాత్మక రచనలు, మీటింగుల వివరాలు, టి.వి. కార్యక్రమాలు

"చాకిరేవు" బూజుపట్టిన సిద్ధాంతాలకు చెల్లుచీటి, వాక్య ప్రకారం సరిచేస్తూ వివరించుట, సరిచేయుటే చాకిరేవు

తెలుసుకుందాం! క్రైస్తవ పత్రికలలో కానరాని నూతన ఆలోచనే తెలుసుకుందాం! అనేక విజ్ఞాన, చరిత్ర, అంతరిక్ష సంబంధ విషయాలను టూకీగా మనకోసం... విద్యార్థులైన పిల్లల కోసం జనరల్ నాలెడ్జ్‌కి, కాంపిటీషన్ పరీక్షలకు ఉపయోగంగా ఉండునట్లు తెలియజేస్తున్నదే "తెలుసుకుందాం"!

బైబిలుకు సంబంధించిన కథా కథనాలు, వివరణా పూర్వక వ్యాసాలు

"మినిస్ట్రీలు" చేయవలసిందేమిటి? చేస్తున్నదేమిటి? సంచలనాత్మకంగా వివరించబడుచు ఎందరినో ఆలోచింపజేస్తున్నది. సరియైన విధంగా సేవజరగాలని, ప్రభువుకు మహిమగా మినిస్ట్రీలుండాలని సాగే వివరణే మినిస్ట్రీలు. నిస్సంకోచంగా తప్పులను ఖండిస్తూ బైబిలు ప్రామాణికంగా వ్రాయబడుచున్న కథనాలు అపూర్వం, అనితరసాధ్యం అనిపించేట్లు ఉంటున్నాయి. అవి మనకోసం మనందరి ఆధ్యాత్మిక మేలుకోసమే.

సువార్త సభలు, మందిర ప్రతిష్టతలు, సేవకుల సేవా జీవితాలు క్రైస్తవులు ఆధ్యాత్మికంగా బలపడుటకొరకు... వీలును బట్టి ప్రచురించుట ఎన్నదగినదే.

# మామాట

క్రైస్తవలోకంలో ఇంతవరకూ ఇటువంటి పత్రిక రాలేదని మీరిస్తున్న కితాబు ప్రభువు(వాక్యం)లో మమ్మల్ని ఎంతో బలపరుస్తున్నాయి. క్రైస్తవనాడు ఇంకను విస్తరించాలని ఆసక్తిని కలిగియున్నాం. అందుకు మీ సహాయం ఎంతైనా అవుసరం. మీకు అలా అనిపిస్తే వెంటనే చందాదారులై ప్రోత్సహించాలని కోరుతున్నాం. ప్రభువైన యేసుక్రీస్తు (వాక్యం) ను బలీయంగా ప్రకటించు పత్రిక క్రైస్తవనాడు అని కితాబిస్తున్నా మీరు మీ స్నేహితులను, బంధువులను కూడా క్రైస్తవనాడు పాఠకులుగా చేస్తే మరింత సంతోషిస్తాం. మా ఆకాంక్షను తీరుస్తారు కదూ...

మనకున్న అనేక పత్రికలలో క్రైస్తవనాడు ప్రత్యేకమైనదని మీరు చదువుట మొదలుపెట్టగానే నూతనంగా క్రైస్తవనాడు చదివే వారికి తెలిసిపోతుందని మా ప్రగాఢ విశ్వాసం! మా కొరకు ప్రార్థించుడి.

మూడవ సంవత్సరములో ప్రవేశించి విజయవంతంగా నడుస్తున్న క్రైస్తవనాడుకు అభినందనలు.

విశాఖవేలి బైబిల్ స్కూల్
ఎమ్.ఐ.జి.-62, సమతానగర్,
గాజువాక, విశాఖపట్నం-44

ఆహ్వానం

V.V.B.S.

(VISAKHA VALLEY BIBLE SCHOOL)

నందు రెండు సంవత్సరముల తర్ఫీదునకు....
(Eng / Telugu) అడ్మిషన్లు కోరబడుచున్నవి. ఇంటర్ ఆపై చదువు చదివిన (మగవారు) బైబిలు నేర్చుకొనుటకు మరియు సేవ చేయుటకు ఇష్టపడువారికి ఇదొక సువర్ణావకాశం. ప్రస్తుతం వారానికి 2దినముల క్లాసులు జరుగుచున్నవి. రెగ్యులర్ క్లాసులు జనవరి 2009 నుండి ప్రారంభం. అనుభవజ్ఞులు, ప్రతిభావంతులు, మరియు సువార్త పక్షముగా సమర్పించుకొన్న ఉపాధ్యాయులు బోధించెదరు.

సంప్రదించండి

విశాఖవేలీ బైబిల్ స్కూల్,
ఎమ్.ఐ.జి.62, సమతానగర్, పెదగంట్యాడ, గాజువాక, విశాఖ-44
ఫోన్ : 9849546828, 9908165370

## లోకోక్తులు

- ❋43.యవ్వనం కొంత కాలమే ఉంటుంది. వికాసం జీవితాంతం ఉంటుంది.-డేన్ బారీ, అమెరికన్ రచయిత.
- ❋44.ఎంత పోరాటం చేసిన నీశక్తికి మించిన పని చేయలేవు. -హోమర్, పురాతన గ్రీకు కవి.

క్రైస్తవ సత్య గ్రంథశాల

పంతులు గారి మేడ, లతా హాస్పిటల్ ప్రక్కసందులో, పాత గాజువాక-26.

మా వద్ద : అన్ని రకాల బైబిల్స్ క్రైస్తవ భక్తి గీతాలు, భక్తుల చరిత్రలు ప్రభు రాత్రి సంస్కారపు ద్రాక్షరసము క్యాసెట్స్, సి.డిలు & డి.వి.డిలు, వి.సి.డి.లు వాక్యపు స్టికర్స్, కీచైన్స్ మరియు కాపరులకు విశ్వాసులకు కావలసిన ఆధ్యాత్మికమైన అన్ని పుస్తకాలు లభించును

వివరములకు : పాస్టర్ జె.ఆనందరావు. ఫోన్ : 0891-6993019
సెల్ : 9705340622

## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

### సైన్స్

- "1879" సంవత్సరంలో ఎడిసన్ ఎలక్ట్రాన్ బల్బు కనుగొన్నాడు.
- ఎలక్ట్రాన్ బల్బు "హీలియం, ఆర్గాన్" వాయువులలో నింపి ఉంటుంది.
- విద్యుచ్ఛక్తి ఉష్ణశక్తిగా "విద్యునిరోధం" వలన మారుతుంది.
- ఒకతీగ యొక్క నిరోధం "పొడవు, మందంపై" ఆధారపడి ఉంటుంది.
- ప్రాథమిక ఘట్టాన్ని మొట్టమొదటి నిర్మించినది"వోల్టా అను శాస్త్రజ్ఞుడు.
- రేడియోలో, టార్చిలైటులో, ఉపయోగించే ఘటాలు "అనార్ధ్రఘటాలు'.
- జింకు ఎలక్ట్రోడు "ఆమ్లంలో"చర్య జరపడం ద్వారా రుణావేశాన్ని పొందుతుంది.

### రాజ్యాంగం

- ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన వివాదాల్ని సుప్రీంకోర్టు పరిష్కరిస్తుంది.
- మౌంట్ బాటెన్ పథకం ఆధారంగా ఇండియన్ యూనియన్, పాకిస్థాన్ రాజ్యాలు విభజితమయ్యాయి.
- ఐవర్ జెన్నింగ్స్ భారతరాజ్యాంగాన్ని సుధీర్ఘమైంది విస్తృతమైంది అన్నారు.
- వల్లభాయి పటేల్ స్వదేశీ సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసారు.

### చరిత్ర

- జహాంగీర్ ఆస్థానానికి ఇంగ్లాండ్ రాజు మొదటి జేమ్స్ తంపున రాయభారిగా వచ్చినది విలియమ్‌హాకిన్స్
- వర్తకం కొరకు ఫర్మానాను పొందిన మొదటి జేమ్స్‌రాయభారి సర్ థామస్ రో
- జహాంగీర్ ఆస్థానమందున్న ప్రముఖ చిత్రకారులు మన్సూర్, మహమ్మద్ మురాద్, మహమ్మద్ నదీర్
- ఫ్రాంక్ ఫ్రాన్స్‌దేశపు కరెన్సీ పేరు
- ఔరంగజేబు రచించిన గ్రంథం రఖిత్-ఇ-ఆలంఫీర్

### జి.కె.

- యుఎఇ రాజధాని అబుదాబి
- ప్రపంచంలోనే అతిపురాతన సంస్థ అసోసియేటెడ్‌ప్రెస్ ఆఫ్ అమెరికా
- మానసిక విశ్లేషకుడైన సిగ్మండ్ ఫ్రాయిడ్ ఆస్ట్రియా దేశస్తుడు
- రెడ్‌బుక్ సూక్తుల సంకలన రచయిత, ఒకనాటి చైనా కమ్యునిస్టుపార్టీ అధినేత మావోఎసిటింగ్
- సబ్‌మెరైన్‌ను కనుగొన్నది డేవిడ్ బుష్నల్
- థామస్ అల్వా ఎడిషన్ మూవిప్రోజక్టర్‌ని కనుగొన్నాడు
- వాట్సన్ అండ్ క్రిక్ డి ఎన్ ఎ ను కనుగొన్నారు.

## పాస్టర్ ముసుగులో మోసగాడు



ఇతడెక్కడ కనబడినా దగ్గర్లోనున్న పోలీసు వారికి అప్పగించండి. క్రైస్తవనాడుకు తెలియపర్చండి. ఇతగాడి విషయమై విశాఖలో పోలీసు దృష్టికి తీసుకెళ్ళడమైనది.
(పూర్తి వివరాలు 1-15 మే క్రైస్తవనాడు సంచికలో ఇవ్వబడ్డాయి)

FREE BIBLE BOOKS
WRITE / SMS TODAY
S. VIJAYA PRAKASH
58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.
Phone: 0883-2463541
Cell : 9346952065



# దేవుని ఆరాధించుటకు నేనే సంఘములోకెళ్ళాలి?

## (To Which Church I should Go for worship God?)

అనేకమైన పేర్లతో సంఘముకొక సిద్ధాంతాలతో రోజుకో సంఘము పుట్టు కొస్తున్న ఈ దినములలో నూతనముగా యేసు క్రీస్తు వారిని రక్షకునిగా అంగీకరించి, యేసు బోధలను అనుసరించాలని ధృఢ నిశ్చయము చేసుకొన్నవారు యే సంఘము లోనికి వెళ్ళాలో తెలియక సతమతమౌతున్న సహోదరులకు ఈ కరపత్రికను వ్రాయుటకు నా హృదయమును ప్రేరేపించి, జ్ఞానమునను గ్రహించిన తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. ఈ కరపత్రిక మీరు దేవుని ఆరాధించుటకు ఏ సంఘములోనికి వెళ్ళాలో తెలియజేయుననే విశ్వాసముతో ప్రార్ధనా పూర్వకముగా వ్రాయుచున్నాను.

పాప ఊబిలో నుండి మనుష్యు లను రక్షించుటకు క్రీస్తు మనుష్యా కారములో ఈలోకములో జన్మించి అనేకమైన అవమానము లను భరించి, శ్రమలనుభవించి తుదకు శిలువ పై తన రుధిరము (రక్తము) ను చిందించి సంఘమును స్థాపించెను, ఆయన యందు విశ్వాసముంచి పాప క్షమాపణకొరకు బాప్తిస్మము పొంది రక్షింపబడినవారిని తన సంఘములో చేర్చుకొనును (మార్కు 16:16; అపో॥ కా॥ 2: 38, 47). యేలయనగా ! క్రీస్తు ప్రభువే సంఘమును కట్టెను (మత్తయి 16:18, అపో॥ కా॥ 2 వ. అధ్యాయము). దానిని కొని యున్నాడు (అపో॥ కా॥ 20:28). దానికి పునాది ఆయనే కనుక వేయబడిన పునాది గాక వేరొక పునాది ఎవడును వేయ కూడదు (1కొరింధీ 3:11). అందుచేతనే బైబిలు గ్రంధములో ముఖ్యముగా నూతన నిబంధనలో వ్రాయబడిన కాలములో సంఘములన్నియు క్రీస్తు సంఘములని మాత్రమే పిలువబడెను (రోమా 16:16).

దేవుని వాక్యము ఆజ్ఞ. ఆజ్ఞాతి క్రమమే పాపము (1యోహాను3:4) క్రీస్తుదేవుడై యున్నాడని బైబిలు ఘోషించు చుండగా మరొక దేవుని నియమించు కొని కొలుచుట ఎంతపాపమో, క్రీస్తు తన సంఘమును కట్టియుండగా వేరొక పేరుతో సంఘమును పిలుచుట అంతే పాపము. మరియు క్రీస్తు తన సంఘమును కట్టియుండగా వేరొక సంఘమును కట్టు అధికారము నిచ్చిన వారెవరు?. అపొస్తలుడైన పౌలు, పేతురు, అపొల్లో మొదలైన భక్తులే తమ పేరు మీద గాని, వేరొక పేరు మీద గాని వేరొక సంఘమును కట్టలేదు. మీలో ఒకడు పౌలు వాడను, అపొల్లో వాడను మరియు కేఫా వాడను అన్నప్పుడు క్రీస్తు విభజింపబడి యున్నాడా? అని పౌలు ప్రశ్నించాడు (1కొరింధి 1:10-13). మనలో విబేధములు లేక అందరు క్రీస్తు కట్టిన ఒకే సంఘ సభ్యులుగా పిలువబడవలెనని వారి భావము.

(వచ్చే సంచికలో...)



క్రీస్తు సంఘము
స్టీఫెన్ యం. సుందర్,
సువార్తికులు
(వివాహ రిజిస్ట్రార్ ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్)
గుంటూరు-522 007.

# కరెంట్ అఫైర్స్

### సెప్టెంబర్-7-2008

సెంట్రల్ కాలిఫోర్నియా తీరం నుంచి సూపర్ షార్ప్ ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్‌ను పంపారు. శనివారం ఉదయం 11.50కిసరిగ్గా కక్ష్యలోకి ఉపగ్రహం జియోఐ-1 చేరుకుంది.
పర్యావరణ మేపింగ్ తో మొదలుకొని వ్యవసాయం రక్షణ అవసరాలకోసం ఈ ఉపగ్రహం ఉపకరించనుందని అలాగే సంబందిత సేవలను విక్రయిస్తామని కంపెని వెల్లడించింది.దీన్ని ఉపమోగించి హై రిజుల్యూషన్ చిత్రాలను పొందవచ్చు.

### సెప్టెంబర్-10-2008

ఆందోళనల నడుమ బిగ్‌బ్యాంగ్ ప్రయోగం సెప్టెంబరు 10న ప్రారంభమైంది స్విస్-ప్రెంచ్ సరిహద్దుల్లో 27 కి.మీ, సొరంగంలోని లార్జ్ హేడ్రన్ కొలైడర్ (ఎల్‌హెచ్‌సి)లోకి తొలిసారిగా రెండు ప్రోటాన్ పుంజాలను విడుదల జేశారు. ఈ రెండింటినిఢీ కొట్టించే ప్రక్రియ తరువాతి దశలో చేపట్టనున్నట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు.
ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు తమ దేశం ఆశక్తితో ఉన్నట్లు ఆస్ట్రేలియా విదేశీవ్యవహారాల మంత్రి స్టిపెన్ స్మిత్ వెల్లడించారు. ఆయన నేతృత్వంలోని ప్రతినిది
బృందం ముఖ్యమంత్రి వైఎస్ తదితరులను కలిసింది.

### సెప్టెంబర్-10-2008

భారత రాష్ట్రపతి జీతం ఇకపై రూ.లక్షన్నర. ఉపరాష్ట్రపతికి రూ.లక్ష పాతికవేలు, రాష్ట్రాల గవర్నర్లకు లక్షపదివేల రూపాయలు గా జీతం నిర్ణయించారు. 2007 జనవరి నుంచిఇవి అమలులోనికి వస్తాయి. బీహార్ వరదభాధితుల కోసం రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఒక నెల జీతాన్ని ప్రధానమంత్రి సహాయ నిధికి విరాళంగా ప్రకటించారు.

### సెప్టెంబరు-11-2008

1990-2005మధ్య భారత్‌లో పేదరికం 52నుంచి41శాతానికి తగ్గిందని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడైంది. 2015కి పేదరికాన్నిసగానికి తగ్గించి సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాన్ని భారత్ చేరుకోగలదన్న విశ్వాసాన్ని ఐక్యరాజ్యసమితి వ్యక్తం చేసింది.

# దైవారాధన

బ్రదర్ జాషువా గూటం
చర్చ్ ఆఫ్ క్రైస్ట్, కాకినాడ

దైవారాధన ఆదినుండియు మానవులు దేవుని నారాధించు స్వభావము కలవారని మనం ఇదివరకే తెలిసికొనియున్నాము. మనము దేవుని నెరిగి ఆయనను మహిమపరచవలెనని ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లింపవలెనని దేవుడు కోరుచున్నాడు. దేవుని యెడల మనకున్న భక్తివిశ్వాసము లన్నిఇయును మనము ఆయనకు చేయు ఆరాధనలో తేటతెల్లమగును. దేవుని మనము ఆరాధించునపుడు నిష్కపటముగను యధార్ధముగను ఆరాధించవలెను.

యేసు ప్రభువు ఇట్లనుచున్నాడు : "అయితే యధార్ధముగా ఆరాధించువారు, ఆత్మతోను, సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది: అది ఇప్పుడును వచ్చేయున్నది: తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు: దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధింపవలెను'' (యోహాను 4:23-24).

మానవులు దేవుని వెదకుటయే గాక, ఆయనకు ఇష్టులై యుండుటకు ఆయనను వెదుకవలయును. "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము: దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను'' (హెబ్రీ 11:6). "అడుగుడి మీ కియ్యబడును, వెదకుడి మీకు దొరుకును, తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరుకును, తట్టువానికి తీయబడును'' అని యేసుక్రీస్తు చెప్పెను (మత్తయి 7:28).

దేవుని వెదకువారు దేవుని చిత్తము చొప్పుననే వెదుకవలెను గదా? అట్లే మనము చేయు ఆరాధన దేవునికి ఇష్టపూర్వకముగా యుండవలెనననిన, దేవుడు చెప్పినట్లే దాఇనిని మనము చేయవలెను. లేనియెడల మన స్వంత అభిలాషల చొప్పున దేవుని సేవించి, ఆరాధించ ప్రయత్నించిన యెడల అట్టివి వ్యర్ధమగును. భక్తుడైన యాకోబు ఇట్లు చెప్పుచున్నాడు: "ఎవడైనను నోటికి కళ్ళెము పెట్టుకొనకు తన హృదయమును మోసపరచుకొనుచు భక్తిగలవాడని అనుకొనినయెడల వాని భక్తి వ్యర్ధమే'' (మత్తయి 15:9). మనము చూచిన ఈ రెండు వచనములను బట్టి వ్యర్ధమైన భక్తి, వ్యర్ధమైన ఆరాధన చేయుట సాధ్యమే యని దేవుడు మనకు విశదీకరించుచున్నాడు. వ్యర్ధము అనగా ప్రయోజనము లేనిది, పనికిరానిది అని అర్ధము గనుక దేవునికి మనము చేయు సేవ ప్రయోజనకరముగా నుండునట్లు మను జాగ్రత్తపడవలయును. ఆయనకు ప్రీతికరమైన సేవను చేయు నిమిత్తము మనము దేవుని వాక్యమును చదివి తద్వారా దేవుని సేవింపవలయును. "దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడునక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువాని గాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్త పడుము'' అని పరిశుద్ధాత్ముడు పౌలుద్వారా ఈనాడు మనలను హెచ్చరించుచున్నాడు (2 తిమోతి 2:15).

వేదవాణి సౌజన్యంతో.... (వచ్చే సంచికలో...)

# డియర్ ఎడిటర్...

★ దేవా వచ్చుతరమునకు నీ బాహుబలమును గూర్చియు, పుట్టబోవు వారందరికి నీ శౌర్యమును గూర్చియు నేను తెలియజెప్పునట్లు తలనెరసి వృద్ధుడనైయుండువరకు నన్ను విడువకుము

**పాస్టర్ ఎన్. నవీన్ కుమార్, విశాఖ :**

ప్రభువు నందు ప్రియ క్రైస్తవనాడు ఎడిటర్ గార్కి ప్రార్ధనా పూర్వకంగా వ్రాయునది. అన్నా, మీరు రిలీజ్ చేస్తున్న క్రైస్తవనాడులో వాస్తవికమైన విషయాలు ఎంతో ఆశ్చర్యపరుస్తున్నవి. చాలా మంచి విషయాలు వ్రాస్తున్నారు. ఈ పత్రిక అవిశ్రాంతంగా కొనసాగాలని ప్రార్ధిస్తున్నాము. జె.సి. ఆర్టిస్ట్‌గా ఉన్న మిమ్ములను దేవుడు గుర్తించి, మెరుగుపెట్టి, మీ కలం ద్వారా అనేకమైన విషయాలు ప్రజలందరికీ తెలియజేసేలాజేశాడు. దేవుడు మిమ్ములను బలంగా వాడుకొనుగాక - ఆమెన్. మరో విషయం మీకు తెలియజేస్తున్నాను. నా తరపున పేపరు చందా కట్టిన విశాఖ ఎం.వి.పి. వాస్తవ్యులైన వై. రామమోహన రావు గార్కి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

జవాబు : బ్రదర్ నవీన్ కుమార్ గార్కి, మీకు నేను ఆర్టిస్టుగా ఉన్నప్పటి నుండి తెలుసని మీ ఉత్తరాన్నిబట్టి గ్రహించగలిగాను. అందుకు దేవునికి స్తోత్రము. ఆర్టిస్టుగా వచ్చిన సంపాదనలో కొంత మాత్రం సొమ్ముతో క్రైస్తవ ప్రముఖులైన పండిట్ సి.హెచ్. ఫ్రాన్సిస్ గారి పుస్తకాలు కొని తెలిసిన వారందెరికో ఇచ్చి చదవమనే వాడిని. ఆ విధంగా మొదలైన పరిచర్యను నేనే సొంతంగా కరపత్రాలు వ్రాసి పంచేస్థితికి తీసుకెళ్ళిన ప్రభువైన యేసుక్రీస్తుకు కృతజ్ఞతాపూర్వక స్తోత్రములు చెల్లిస్తున్నాను. కరపత్రాల నుండి క్రైస్తవనాడు పేపరు ఎడిటర్‌గా నన్ను నియమించి వాడుకొంటున్న దేవుని కృపను ఎంతవర్ణించినా తక్కువేనని నా కన్పిస్తుంది. పత్రికలో ఎన్నో నిగూఢమర్మాలను వెల్లడిస్తూ, తప్పుడు బోధకులను ఖండిస్తూ లేఖనాల్లో సరిచేస్తున్న దేవుని బెత్తాన్ని ఎవరైనా భరించాల్సిందే. లేఖనాను కూలంగా మారాల్సిందే. దేవుడు నాయందుంచిన నమ్మకాన్ని నిలబెట్టకొనుటకే నాకడమట్టుకు ప్రయత్నిస్తాను. అందుకు మీబోటివారు నిరంతరం చేస్తున్న ప్రార్ధనలే నాకు మరియు క్రైస్తవనాడుకు బలం. రెండు క్రైస్తవనాడు పేపర్లు వస్తున్నాయని మీరు తెలిపి ఒకటిమాత్రమే పంపమన్న మీ నిజాయితి నాకెంతో నచ్చింది. ఆలాగున తెలిపిన వారిలో మీరు ప్రథములు. అలా రెండు పేపర్లు ఎవరికైనా వస్తుంటే దయవేసి మాకు తెలుపగలరు. కొందరు రెండు మూడు చోట్ల మాకు తమ పేర్లు ఇచ్చుట వలన ఇటువంటివి జరుగుతున్నాయి. కావున ఎవరైనా ఒకసారి మాత్రమే పేరు ఇవ్వాలని తెలియజేస్తున్నాం. లివింగ్‌స్టోన్ హోలీ మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ వై. రామ్మోహనరావు గారు మీబోటి 10 మందికి చందాలు కట్టి మాకును సహకరించారు. వారిని మీరు గుర్తుచేసుకున్నందుకు మీకు నా అభినందనలు. మీలాంటి వారెందరికో ఆయన చందాలు కట్టి మమ్ము ఇంకనూ ఆదరించులాగున ఆయన్ను గూర్చి మా ప్రార్ధనలలో మేము గుర్తుచేసుకుంటున్నాము. కృతజ్ఞత కల్గి నడుచుకొను వారందరూ ఆశీర్వాదానికి నోచుకొందురని తెలుసుకొనుటే మనకు ఆశీర్వాదకారణం.

**రెవ. బి. నోబుల్ నిర్మల్ కుమార్, రామచంద్రపురం, హైద్రాబాద్ :**

గౌరవనీయులైన ఎడిటర్ గార్కి ప్రభువు నామమున శుభములు. అనేక దినముల తరువాత క్రైస్తవనాడు పక్ష పత్రికను చదవ గలిగినాము. చాలా సంతోషం. ముఖ్యమైన విషయాలు ప్రచురించ గలిగారు. రాబోవు దినాలలో ప్రభువు ఈ పత్రికను విశేషముగా తన పరిచర్యలో వాడుకోవాలని అనుదినము ప్రార్ధిస్తున్నాము. చందా పంపుతున్నాం. పత్రికను రెగ్యులర్‌గా పంపగలరు. మీకు మా వందనములు.

జవాబు : రెవ.బి. నోబుల్ నిర్మల్ కుమార్ గార్కి, మీ ఉత్తరం, అందున్న మీ అభిప్రాయాలు, దస్తూరి నన్నెంతో ఆనందింపజేసాయి. మీరు ప్రార్ధన చేస్తున్నారని వ్రాసిన మాటే ప్రభువులో నన్నెంతో బలపరచింది. మీ బోటి వారెందరో క్రైస్తవనాడుకు పాఠకులై పోత్సహిస్తున్న విధానాన్ని బట్టి దేవుని స్తుతిస్తుంటాను. మీకు పత్రిక పంపుతున్నాం. మీరు మీ ఫోన్ నెంబరు వ్రాసుంటే వెంటనే ఫోన్ చేసి మాట్లాడి ఉండే వాడిని. అలా మాట్లాడుట నాకెంతో ఆనందాన్నిస్తుంది. మీ ఉత్తరంలో క్రైస్తవ నాడులో ముఖ్యమైన సంగతులు చదవగలిగానని వ్రాసారు. నాకెంతో బలాన్నిచ్చిందీమాట. మీరంతా ప్రార్ధిస్తుంటే క్రైస్తవనాడు మరిన్ని సంచలనాత్మకమైన సంగతులతో విరాజిల్లుట ఖాయం. అందుకు మీ బోటి ప్రార్ధనాపరుల, పాఠకుల సహాయ సహకారాలు మాకు తప్పనిసరి. పాఠకులైన వారు మరి కొందర్ని పాఠకులుగా చేర్చి చందాలను పంపి పత్రికను బలపర్చాలని ఆశిస్తున్నాను. మా ఆశ ప్రభువు కృపతో మీ ద్వారా నేరవేర్చాలని దేవునిని మీకోసం ఎల్లప్పుడు వేడుతుంటాను.

# మీ ప్రశ్న - ఎడిటర్ జవాబు

**ప్రభువునందు ప్రియులకు ! అనేక ప్రాంతీయులు వారి సందేహాలు, విభిన్న ఆలోచనలవల్ల ఉత్పన్నమయ్యే అనేక సంశయాలను నాతో అనేక విధాలుగా పంచుకుంటూ జవాబు రాబట్టాలని ఆశిస్తున్నారు. వాటినే ప్రశ్నలుగా ఇస్తూ వాటికి నా జవాబులు వరుసగా మరనేకులు ఎరుగుతూ ప్రభువునందు బలపడాలని ఆశిస్తున్నాను. అందుకు నిదర్శనమే ఈ శీర్షిక. మీమీ ప్రశ్నలు కూడా సంధించండి! తగు విధంగా జవాబు పొందండి!!**

**★ సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దాని వలన సంతోషము పుట్టును సమయోచితమైన మాట ఎంత మనోహరము.**

ప్రశ్న : బైబిలు ఎన్ని సార్లు చదివితే అంతబాగా అర్ధమై జ్ఞానులౌతారా? లేక ఎక్కువ సంవత్సరాలు అదే పనిగా బైబిలు చదివితే జ్ఞానులౌతారా? ఈ రెండు విధాలాకాక ఎలా చదివితే జ్ఞానులౌతారు? మీరేమంటారు?
జవాబు : బైబిలు ఎన్ని సంవత్సరాలు, ఎన్ని సార్లు "చదివినా" జ్ఞానులవలకపోవచ్చు. ఎందుకంటే బైబిలును చదువుటే జానాన్నివ్వదు! బైబిలును గ్రహిస్తేనే జ్ఞానులైతారు. దైవజ్ఞానులౌతారు. ఇది లేఖన సత్యం.

ప్రశ్న : అంటే బైబిలు సవంత్సరాలకు సంవత్సరాలు చదివిన వారు, బైబిలును అనేక సార్లు చదివినవారు జ్ఞానులు కాలేరంటారా?
జవాబు : అలా చదివిన వారుంటే సంతోషమే. ఎందుకనగా వారధికసమయం వాక్యమైన దేవుని చదువుటలో గడిపారుకాబట్టి. అలా చదివిన వారందరూ జ్ఞానులవాలనిలేదు. ప్రభువు మాట చొప్పున గ్రహించువారే జ్ఞానులవగలరు.

ప్రశ్న : దైవజ్ఞానం ఎరుగుటకు బైబిలును ఎలా చదవాలని మీ అభిప్రాయం?
జవాబు : మరలా చెబుతున్నాను కేవలం బైబిలును చదివినంతమాత్రాన దైవజ్ఞానులవలేరు. చదివినదాని గ్రహించిన వారే దైవ జ్ఞానాన్ని ఎరిగిన వారు కాగలరు. చదువుట వేరు, గ్రహించుట వేరని తెలుసుకోవాలి. చదువుటవల్లే జ్ఞానం అర్ధమవుతుందంటే చదువొచ్చి బైబిలును చదవని క్రైస్తవులుంటారా? ఉండకపోవచ్చు! మరి వారందరికి బైబిలులో ఉన్న దేవుని మనసు అర్ధమైతే ఇన్ని రకాల బోధలు, సిద్ధాంతాలు ఎందుకు క్రైస్తవలోకంలో రాజ్యమేలుతున్నాయి? ఆలోచించాలి.

ప్రశ్న: గ్రహించాలన్న మీ జవాబుకి లేఖనాధారాలున్నాయా?
జవాబు : క్రైస్తవనాడు ఎడిటర్ ఆపాటి లేఖన జ్ఞానం లేనివారుకారని ఇప్పటికే అనేకులు సంతోషంతో ఇస్తున్న సహకారం వల్ల నిరూపితమైంది. మనప్రభువైన యేసుక్రీస్తు బైబిల్లో కొన్ని చోట్ల తన శిష్యుల్ని మీరింకను గ్రహించలేదా? అని గద్ధించినట్లు చూస్తాం. లేఖనాన్ని గ్రహించాలంటే లేఖనాల్లోనున్న భావాన్ని గూర్చి ఆలోచిస్తేనే అవగాహనవుతుంది.

ప్రశ్న : ఈ వివరణకు సంబంధించి ఉదాహరణేమైనా ఇవ్వగలరా?
జవాబు : సరే చిత్తగించండి..... యేసు తన శిష్యులతో యెరుషలేముకు వెళ్ళుచున్నాము. అని చెప్తూ తను పొందబోయే శ్రమలను గూర్చి ముందుగానే తెలియజేసారు. ఆయన వివరంగా తెలియజేసినను వారామాటలను గ్రహించలేకపోయినట్లు బైబిల్లో చూస్తాం. అప్పట్లో వారికాసంగతి మరుగుజేయబడినట్లుంది. కాబట్టి వారికి బోధపడలేదు. మరి ఇప్పట్లో మనకు మరుగైనదేదైనా ఉందా? ఉంటే అది బయలుపడాల్సిందేనని లేఖనం మనకు ఆదరణకల్గిస్తుంది. ఎలా బయల్పడుతుందంటే దేవుని ఆత్మను మన హృదయాల్లో నింపుకుంటుంటే ఆయాత్మే మనకన్నిటిని తెలియజేస్తుందనే నా అభిప్రాయం ముమ్మాటికి నిజమే సుమా! దేవుని ఆత్మను పొందుటకు ప్రయత్నించండి బైబిల్ అర్థమైపోతుంది.

ప్రశ్న: గ్రహించుటంటే ఏంటి? లోకానికి సంబంధించి ఈ ప్రశ్నకు జవాబుగా ఒక ఉదాహరణివ్వండి?
జవాబు : సరే చిత్తగించండి...... క్రైస్తవ వివాహాల్లో ఒకరు పెండ్లికి కర్తగా నిలువబడి వధూవరూలచే అన్నీ చదివించి పెండ్లి జరిగినట్లు నిర్ధారణ చేసి సర్టిఫికేట్ ఇస్తారు. ఆయనా పాస్టరై ఉంటారు. ఈ విషయం సాధారణంగా హాజరైన వారెవరు అంతగా పట్టించుకోరు. పెండ్లవగానే వెళ్లిపోతారు. ఇదే విషయాన్ని గూర్చి ఆలోచిస్తూ గ్రహించిన వారికి కొన్ని సత్యాలు తెలుస్తాయి. అక్కడనేక కాపర్లతో బాటు వారి కాపరి ఉన్ననూ ఇతనే ఎందుకు వివాహకర్తగా ఉన్నాడు? అన్న సందేహమొస్తే..... ఆయనకు ప్రభుత్వం వారి అనుమతి లభించినట్లు తెలుస్తుంది. వివాహ రిజిస్ట్రారుగా తన పేరును చట్ట ప్రకారం నమోదు చేసుకున్న వాడిగా కన్పడతాడు. అందుకు తగిన పత్రాలు ప్రభుత్వం దగ్గర్నుండి పొందిన వానిగా ఆయన కన్పడతాడు. వివాహ సమయంలో అక్కడున్న ఎందరో కాపర్లకు లేని ప్రత్యేకత ఉన్నవానిగా కూడా ఆయన్ను గుర్తించగలం. ఆయన ఇచ్చిన పెళ్ళి సర్టిఫికేటు లోకంలో చెల్లుతుంది. ఇలా ఇంకెన్నో విషయాలు ఆలోచిస్తూ గ్రహిస్తుంటే బయల్పడతాయి. ఇవన్నీ సాదారణంగా వివాహానికి హాజరైన వారికి తెలియకపోవచ్చు. గ్రహించిన కొలదీ ఆయా అంశాలకి సంబంధించిన వెన్నో బయల్పడుతుంటాయి. అందుకే ప్రభువు తన శిష్యుల్ని మీరింకనూ గ్రహించలేదా? అన్నట్లును మనం బైబిల్లో చూడగలం. బైబిలును చదువుట ఉన్నతమైనదని భావిస్తే, గ్రహించుటన్నది మహోన్నతమైనదిగా గుర్తించగలగాలి. అపుడే లేఖనాలయందున్న దేవుని మనసు, ఉద్దేశాలు అర్థమౌతాయి! ఏమంటారు?

ప్రశ్న : దేవునిలో (వాక్యంలో) ఎదగాలంటే ఏం చేయాలి?
జవాబు : బైబిలు చదువునపుడెల్లా ప్రతీ వచనాన్ని పూర్ణమైన మనసు, చిత్తముతో ఆలోచిస్తూ చదవాలి. అంతకు ముందే, తన జ్ఞానం మనకర్థమైన విధంగా ఉండునట్లు దేవునిని వేడాలి. సదాకాలం మనకు తోడైయున్న ప్రభువే తన జ్ఞానపులోతుల్లోకి మనల్ని నడిపిస్తూ బోధిస్తారు. ఇది నిజం సుమా! మీరూ ప్రయత్నించండి. బైబిలు జ్ఞానపు లోతుల్ని చవి చూసి ఆశ్చర్యానందాల్ని పొందుతూ దేవుని లో ఎదుగుతారు. ఇది మీకు నేను ఇస్తున్న భరోసా!

# మినిస్ట్రీలు

**చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?**

**ఎడిటర్**

**(గత సంచిక తరువాయి....)**

వివాదాస్పదంగా మారి తమది కాని అనగా తమ పితరులు సంపాదించని ఆస్తుల్ని అమ్ముకొంటూ, ధనవంతులై విలాసంగా జీవిస్తూ, దేవుని సేవ చేస్తున్నామని చెప్పుకొనువారెందరో ఈ మధ్యకాలంలో బయల్దేరినట్లు క్రైస్తవలోకంలో తరచుగా చర్చలు జరుగుతున్నాయి.

**★ ధనవంతుడును తన ప్రయత్నములలో (నడకలలో) వాడిపోవును.**

ఏదేమైనా క్రైస్తవులంతా ఐక్యత కల్గి తమకున్న పరిధిని బట్టి సఖ్యతతో మెలిగి ఒకరియందొకరు ప్రేమకల్గి జీవించాలి. తద్వారా తమ మధ్యనున్న విబేధాల్ని వీడాలి. క్రీస్తు సేవా పరిచర్యలో మేమంతా ఒకటేనని లోకానికి చాటాలి. సమస్యల్ని పరిష్కరించుకొని సేవ బలంగా జరుగునట్లు గొప్ప నిర్ణయాలు తీసుకోవాల్సిన అవుసరత ఎంతైనా ఉంది. ఆయా నిర్ణయాలే "క్రైస్తవ ఆస్తుల్ని" క్రీస్తుసేవకొరకు సద్వినియోగమైయేట్లు చేయాలి. అపుడే క్రీస్తుకు మహిమ. మనలోనే ఆయన తన్నుతాను మహిమ పర్చుకొంటారన్న లేఖనాన్ని మనం జీవించి యుండగానే మన బ్రతుకుల్లో నెరవేర్చుకొందాం. అదే క్రైస్తవులకు ఆశీర్వాదం. ఇది అందరూ గ్రహించుట అవశ్యం. మనలో నున్న విబేధాలు క్రీస్తు సేవముందు ఎందుకూ పనికిరానివేనని గ్రహించుట అత్యావుసరం. ఆలాగున సేవ జరిగితే క్రీస్తు సువార్త ఇంకెంత ప్రభలమై విస్తరిస్తుందో ఆలోచించండి. ప్రియులారా! ఈ లోకంలో నుండి "ఏ క్షణం" లో వెళ్లిపోతామో ఎరుగని వారం. ఇక్కడ కళ్ళు మూయగానే అక్కడ ప్రభువెదురుగా కళ్లు తెరిస్తే ఆయనకు ఏం చెబుతాం. ప్రభువా నీ కోసం గొప్పగా లోకంలో బోధించామనా? లేక జీవించామనా? బోధించి జీవించకపోతే నిత్యనరకముంటోంది బైబిలు. బోధించక పోయినా లేఖనానుకులంగా జీవించుటకు ఇష్టపడితే ఆయనే మన బ్రతుకుల్ని అంతమువరకు సరిచేయును. లోకంలో ఆస్తి ఆస్తి అంటూ వెంపర్లాడి క్రీస్తుకు దూరమైతే ఏం లాభం? నరకం ఖాయం! దేవుడు క్రైస్తవులనుండి కోరేది ఇదేనా? ఆలోచించండి.

**★ ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము?**

అన్న మన ప్రభువైన యేసుని ఒక సారైనా గుర్తుంచుకోండి. ప్రతి ఆదివారం చర్చికెళ్తున్నాం. కానుకలేస్తున్నాం. అంటే అది జీవానికి మార్గం కాదని ఎరగండి?! ఆలాగుననే సహోదరునికి లేమి కలిగుండుటచూచి, వెళ్ళు, ప్రార్థిస్తాం అని చెప్పుట ప్రయోజనకారి అవదని యాకోబులో చూస్తాం. మన విశ్వాసంలో క్రియలుండాలి అంటున్న బైబిలు మాటల్ని ఎల్లప్పుడు నెమరు వేసుకొని జీవించాలి. క్రీస్తు సేవ కొరకు సహోదరులెవరికైనా సహకారమందించువారే క్రీస్తు ప్రేమనెరిగినవారు, సువార్తా పరిచర్యలకు సహకారులు. రాబోవు రోజుల్లోనైనా క్రైస్తవులందరూ వివాదాలు వీడి సేవకు సహకారులై క్రీస్తు రాజ్యము (సంఘము)ను విస్తరింపజేస్తూ వర్ధిల్లునట్లు ఐక్యతతో శ్రమిస్తారని ఆశిద్దాం, ప్రార్థిద్దాం.

**★ సమాధాన పరచువారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు.**

దేవుని పట్టణమైన పరలోకంలో స్థానం పొందాలంటే ఇక్కెడెలా జీవించాలో తెలుపుటకు బైబిలు మనకొక చక్కని మార్గదర్శి. "పరలోకం" ఎవడు చూసాడు లెండి?! అనుకొంటూ ఈ లోకమే శాశ్వతమనుకొంటూ బైబిలునందున్న లేఖనాన్ని చులకనగా చూసేవారికి శ్రమ. అట్టి వారెందరో తమ బ్రతుకును గూర్చి విశ్లేషణ చేసుకొంటే అదే చెప్తుంది తామెంత అసమాధానాలతో దినములను గుడుపుతున్నారోయని. అటువంటి జీవితాలనేనా క్రీస్తు ఈ లోకంలో మనకిస్తానన్నది? ఒక సారి ఆలోచించండి. క్రీస్తును ఎరిగిన తర్వాత తమ బ్రతుకుల్లో క్రీస్తుకు ప్రథమస్థాన మివ్వకుండా జీవించువారందరూ ప్రతిదినం అభద్రతా భావంతో జీవించాల్సిందే! కాబట్టి ఇక్కడ మన బ్రతుకులకు భద్రత విశ్రాంతి కావాలంటే క్రీస్తును మన జీవితాల్లో ఎదుటివారు చూడగలగాలి. మన కుటుంబాలకు ఆస్తుల నిచ్చుటకంటే క్రీస్తు నిచ్చుటకై అధిక సమయం వెచ్చించాలి. ఆలాగున జీవించువారెందరో మనకు నిత్యం తటస్థ పడుతూనే ఉంటారు. వారి బ్రతుకుల్లో ఆస్తులు లేకున్ననూ క్రీస్తు ఇచ్చిన మహిమతో సహా ఆశీర్వాదాలు పొందిన వారిగా కన్పడుతుంటారు. అట్టి వారికి సహాయకులు క్రీస్తే సుమా!

# పరలోకపు పేరడీ కథలు

**ఇందులోని పాత్రలు, సన్నివేశాలు కేవలం కల్పితాలు. ఎవరిని ఉద్దేశించినవి కావు. వ్రాయబడుచున్న కథనాలను బట్టి బైబిలును మరింత అవగాహన చేసుకోవాలన్నదే మాఉద్దేశ్యమైయున్నది.**

ఒకనాటి మిషనరీలు క్రీస్తు సేవా పరిచర్యలు ఘనంగా జరగాలని అందుకోసం తమ వంతుగా ఇచ్చినవే మనకనేక చోట్ల కన్పడే స్థలలు. వారివంతు వారు సేవలో ముగించుకొని తమకున్న క్రీస్తుప్రేమను లోకానికి చాటారు. అందుకు నిదర్శనంగా అనేక పట్టాణాల్లో ప్రముఖ వీధులు వాటికి సంబంధించిన పేర్లతో పిలువబడుతున్నాయి. అదొక సాక్ష్యంగా మన భావించాలి. అట్టి సాక్ష్యాన్ని మరింత ఘనంగా ప్రచురమయ్యేట్లు మనవంతుగా కృషి చేయాలి. అప్పటి ఆస్తులను బట్టి వాటి పేర్లతో ఇప్పుడు లోకులు, మనము అయా ప్రాంతాలను పిలుచుకుంటున్నాం. ఇప్పుడు మనవంతుగా మనమాఆస్తుల్ని పరిరక్షిస్తూ క్రీస్తు సేవార్థమై సక్రమంగా వాడుకొంటే భావితరాలవారికి అవే క్రీస్తును గూర్చి, మన గురించి సాక్ష్యంగా నిలుస్తాయి. ప్రస్తుత క్రైస్తవనాయకులుగా సరిగణింపబడుతున్న వారెవరైననూ ఇట్టి ఆస్తుల విషమయై శ్రద్ధతీసుకోవాలని అధికశాతం క్రైస్తవులు ఆశిస్తున్నారు. క్రైస్తవులందరూ ఏకమై యేసుక్రీస్తు పరిచర్యలకొరకు అవన్నియు వాడబడాలని కోరుకొంటూ ప్రార్థించు వారెందరో. వారి ప్రార్థనలు ఫలించాలని ఆశిస్తూ వివాదాల్లోనున్న ఆస్తుల విషయమై ప్రతి వివాదము సమసిపోవాలని కోరుదాం. పదిమంది మేలుకొరకు కోరే ప్రతి కోరికా తీర్చే దేవునినే మనం కలిగిఉన్నాం. మరెందుకాలశ్యం, రండి మనందరంకూడి ప్రార్థిద్దాం. దేవుడు మన మనవి వినును గాక! *(ఇప్పటికిది సమాప్తం)*

**అనూహ్య రీతిన ఆదరిస్తున్న మినిస్ట్రీల అధిపతులకు, నాయకులకు, పాఠకులకు, స్నేహితులకు, మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు. ఇదే రీతిన క్రైస్తవనాడును ఎల్లప్పుడు ఆదరించాలని, మీ మీ ప్రార్థనల్లో మమ్మును గుర్తుంచుకోవాలని కోరుతూ...**

**మీ క్రైస్తవనాడు ఫ్యామిలీ & స్టాఫ్**

RNI APTEL/2006/17980



# బ్రదర్ ఎమ్. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ వేస్తున్న ఐక్యతా కమిటీలు



వివరిస్తున్న బ్రదర్ ఫ్రాన్సిస్ సుధాకర్ (అనకాపల్లి

**సెప్టెంబర్ 3, నర్సీపట్నం అడ్డురోడ్డు :** పాస్టర్ బి.జె.వి. ప్రసాద్ సమక్షంలో నర్సీపట్నం ప్రాంత మండలాలకు కమిటీని వేసారు. కమిటీ అధ్యక్షులుగా పాస్టర్ బి.జె.వి. ప్రసాద్ తనయులు పాస్టర్ బి.డేవిడ్ కిరణ్‌కుమార్ ఎంపికయ్యారు. కమిటీ మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. కార్యక్రమాన్ని ఆద్యంతం అనకాపల్లి ఫెలోషిప్ అధ్యక్షులైన ఫాన్సిస్ సుధాకర్ చక్కని క్రమంలో నడిపి తన విజ్ఞతను చాటారు. మండలాల్లోనున్న పాస్టర్ల మధ్య చిన్నపాటి అభిప్రాయభేదాలున్ననూ అవేమంత పరిగణింప దగినవి కావు. పాస్టర్ సుధాకర్, బ్రదర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నడిపింపబడుతున్న ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్‌ను గూర్చి చక్కగా వివరించారు. సి.యం. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి క్రైస్తవులకు ఇవ్వసంకల్పించిన తాయిలాలను గూర్చి విడమర్చి చెప్పి పాస్టర్లకు ఆదరణ కలుగజేసారు. సి.యం. ఇవ్వనున్న రాయితీలు, సహకారం అందరికీ అందుబాటులోకి వస్తే సేవకులకు ఎంతో ఆదరణగా ఉంటాయన్నారు. అవి వచ్చేంత వరకు మన ప్రయత్నాల్లో ఎటువంటి లోపాలు లేకుండునట్లు కాపర్లందరూ ఏకమనస్కులై ఉండాలన్నారు. బస్సుల్లోను, తీర్ధయాత్రల్లోను పాస్టర్లైనా, సువార్తికులైనా సువార్త ప్రకటించకుండునట్లు చూడాలని సి.యం. తనను రిక్వెస్ట్ చేసినట్లు ఫ్రాన్సిస్ సుధాకర్ అన్నారు. అందువల్ల అనవసర వివాదాలు రావని సి.యం. తనకు చెప్పారన్నారు. ప్రతి సేవకునికి రూ॥ 500 నుండి 1000 రూ॥ల వరకు సహకరించాలని ప్రభుత్వానికి అభిప్రాయముందని ఫ్రాన్సిస్ సుధాకర్ చెప్పారు. అందుకోసం అందరూ అప్లికేషన్లు ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. ఇప్పుడు వేస్తున్న కమిటీలు ఇటువంటి విషయాలన్నీటిలో మీకు సహకారంగా ఉంటాయిని చెప్పారు. కాబట్టి వివరాలన్నీ వేగంగా కమిటీలకు అందజేయాలని చెప్పారు. విజయనగరం, శ్రీకాకుళం వారి లిస్టులు ఇప్పటికే తనకు అందాయిన సుధాకర్ అన్నారు. మీరంతా కమిటీల్లో ప్రెసిడెంట్‌లు, సెక్రటరీలంటే ఏదో పదవిగా భావించొద్దన్నారు. ప్రస్తుతం ఎన్నికైన వారు అందరితోను కలుపుగోలుగా ఉండాలన్నారు. అందిరితో సఖ్యత లేకపోతే కార్యక్రమం సజావుగా సాగదని చెప్పారు. ఏ జిల్లా కాజిల్లా వారే కార్యక్రమాల్ని నడపాలనీ, దానికై అవసరమైతే తమ సొంత ధనాన్ని ఖర్చు పెట్టగలగాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్‌లో ఇప్పటికే ఒక లక్షా ఇరవై వేలమంది చేరారన్నారు. ప్రభుత్వం ద్వారా మనకివ్వనున్న వేవైనా రేపు ఈ ప్రభుత్వం మారినా వచ్చే ప్రభుత్వం కూడా వాటిని అమలు చేసేట్లు మనం ప్రయత్నించాలని ఉద్ఘాటించారు. సి.యం. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి మరియు కుటుంబమంతా క్రీస్తులో దీనత్వం కలిగి ఉన్నట్లు పాస్టర్ సుధాకర్ చెప్పారు. సి.యం. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని గూర్చి మీ మీ ప్రార్ధనలలో గుర్తుంచు కోవాలని సుధాకర్ వేడుతూ గుర్తుచేసారు. బ్రదర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఇప్పటికే 450 చర్చిలు కట్టబడ్డాయని చెప్పారు. ఆయన 1000 చర్చిలు కట్టాలనే ఆసక్తి కలిగి ఉన్నారని చెప్పారు. వందన సమర్పణలో పాస్టర్ బి.జె.వి. ప్రసాద్ చెప్తూ సి.యం. మరియు వారి కుటుంబం క్రైస్తవులకు చేయనున్న సహాయ సహకారాలను బట్టి మనమంతా వారిని గూర్చి ప్రార్ధంచాలని మరోమారు గుర్తుచేసారు. సి.యం. కుటుంబం క్రైస్తవుల పట్ల చూపిస్తున్న ఆదరణను బట్టి సంతోషిస్తున్నానని సీనియర్ పాస్టరైన బి.జె.వి. ప్రసాద్ తన ఆనందాన్ని వ్యక్తపర్చారు. ప్రభుత్వ సహకారం పొందాలనుకుంటున్న కాపర్లెవరైనా సంఘాన్ని కలిగి ఉంటే మంచిదన్నారు. నాటి కార్యక్రమంలో అచ్చుతాపురంలో ఘనమైన సేవచేస్తున్న బ్రదర్ యం. సరోజినీ దేవదాసు దంపతుల కుమారుల్లో ఒకరైన సుధీర్‌కుమార్ కూడా ఉన్నారు. ఆయన అచ్చుతాపురం ప్రాంతంలో టువరల్డ్స్ పబ్లిక్ స్కూలుకు అధిపతి కుడాను. మండలాల ప్రకారం కమిటీలను వేస్తూ క్రైస్తవులను బలపర్చుటకు కంకణం కట్టుకొన్న బ్రదర్ అనిల్ కుమార్ పడుతున్న ప్రయాస వృథాపోకుండునట్లు ప్రార్థించాల్సిన అవసరత ప్రతి క్రైస్తవన కుటుంబానికి ఉందనుట అతిశయోక్తి కాదేమో! ప్రార్థించండి, అని చెప్పుకొనువారెందరో! - ప్రత్యేక ప్రతినిధి.



ప్రార్థన చేస్తున్న బ్రదర్ ఎం. సుధీర్ కుమార్ (క్రైస్ట్ ది కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీస్)



కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు చెప్తున్న.... బ్రదర్ డి. డేవిడ్ కిరణ్ కుమార్

## లోకోక్తులు:

* మానవుడు తన అదృష్టం వక్రించినపుడు మానవాతీత శక్తి ఏదో ఉందని అనుకుంటాడు. అదృష్టం బాగా ఉన్నప్పుడు అదంతా తన గొప్పదనమే అనుకుంటాడు.-జార్జ్ శాంతయన
* అవార్డు పొందడం అంటే బాధ్యతను స్వీకరించడం. మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామనే హామీ ఇవ్వడం.

శుభాకాంక్షలు

క్రైస్తవనాడు 2 సంవత్సరాలు పూర్తి చేసుకొని 3వ సంవత్సరంలోనికి ప్రవేశించిన సందర్భంలో మా ఎయిర్ పోర్టు బాప్టిస్టు సంఘం (కంచరపాలెం, విశాఖపట్నం) సభ్యులందరి తరుపున మేము శుభాకాంక్షలు తెలియజేయుచున్నాము. గతములో మీరు సాధించిన వాటికంటే అత్యధికముగా ప్రభువు మిమ్ములను ఆశీర్వదించి వర్ధిల్లింపజేయాలని ఆకాంక్షిస్తూ చేస్తున్న మా ప్రార్థన మీకు సదా తోడుగా వుండునుగాక. క్రైస్తవనాడు ద్వారా అనేక మేలుకరమైన ఆధ్యాత్మిక మర్మములను సర్వలోకానికి తెలియపర్చాలని కోరుతున్నాము. దేవుడు మిమ్ములను అన్ని విధాలా మరింత ఆశీర్వదించాలని మరోమారు దేవుని వేడుతూ మా శుభాకాంక్షలు మీకు తెలియజేస్తున్నాం.

-ఎయిర్‌పోర్టు బాప్టిస్ట్ చర్చి, కంచరపాలెం, విశాఖపట్నం.

## పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యత - యేసుక్రీస్తు

క్రైస్తవనాడును ఆదరిస్తూ, సహకరిస్తూ, ప్రోత్సహిస్తున్న మీ అందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు

క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు

**ఇప్పటికీ చందాలు పంపనివారికి చందాలు పంపమని తెలియజేస్తున్నాం. వద్దనుకొనువారు మాకు తెలియజేయండి!**



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*